తెలుగు డిజిటల్ దినపత్రిక
సిరి
...People Voice | www.siridaily.com
గురువారం, నవంబర్ 20, 2025 | సంపుటి-1 సంచిక-337 పేజీలు- 10
The Largest Readers Local Digital Daily

# ఉమ్మడి జిల్లా అభివృద్ధి నా లక్ష్యం

- అభివృద్ధి, సంక్షేమంపై నిరంతర పర్యవేక్షణ అవసరం
- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- మెదక్ లో త్వరలో క్యాన్సర్ ఆస్పత్రి
- రూ 69.59 లక్షల తో బస్సు ఏర్పాటు చేసి జిల్లాప్రజలకు క్యాన్సర్ వైద్య సేవలు
- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు

2







# రక్షకులా భక్షకులా!?

3

## కాసులిస్తేనే..ఖాకీలకు కనికరం

- ఉమ్మడి మెదక్ జిల్లాలో దిగజారుతున్న ఖాకీల పరువు
- అడ్డగోలుగా అక్రమార్జన
- తీసుకునే లంచంలో పెద్దసార్లకు వాటాలంట...?
- ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం
- అవినీతిపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాలి

ఒకప్పుడు పోలీసులంటే భయం.. గౌరవం ఉండేది..ఏ అధికారైనా బదిలీపై వెళ్తుంటే ధర్నాలు, రాస్తారోకోలు చేసేవారు... అలాంటి నిబద్ధత కలిగిన పోలీసు శాఖ లంచాలమయంగా మారింది.. ఏసీబీ అధికారులకు పట్టుబడితే టపాసులు కాల్చి సంబరాలు చేసుకునే దుస్థితి దాపురించింది... శాంతి భద్రతల పరిరక్షణలో ప్రధాన భూమిక పోషించాల్సిన రక్షక భటులే భక్షకులుగా మారి ప్రజా వ్యవస్థని పూర్తిగా అవినీతిమయంగా మారుస్తున్నారు. కంచే చేను మేస్తే కాపాడేది ఎవరు అనే చందంగా రక్షించాల్సిన పోలీసులే న్యాయాన్ని కాసుల రూపంలో బేరీజు వేస్తున్నారు.. చట్టపరమైన న్యాయం కోసం పోలీస్ స్టేషన్ లను సంప్రదిస్తే .. కాసులు చూపకుంటే కార్యం జరగదు... ఓవైపు ఫ్రెండ్లీ పోలీసు అంటూనే మరోవైపు అవినీతి కర్తవ్యం అంటూ పీడిస్తున్నారు..పోలీసు శాఖలో అందరూ అలాగే ఉంటారని ఉద్దేశ్యం కానప్పటికీ కొందరి అవినీతి వల్ల ఆ శాఖకు తీరని మచ్చ ఏర్పడుతోంది...సామాన్య ప్రజలను సైతం వదలకుండా డబ్బులు వసూలు చేస్తూ అవినీతి నిరోధక శాఖ వలకు చిక్కుతున్న పోలీసు అధికారుల తీరును సభ్య సమాజం వెక్కిరిస్తోంది. ఏది ఏమైనా ఉన్నత అధికారుల పర్యవేక్షణ కరువై రక్షక భటులే భక్షక భటులుగా మారి మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితులపై లంచాల పేరుతో దాడులు చేస్తున్నా పట్టించుకోకపోవడం దారుణం...కేసును బట్టి కింది స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు అమ్యామ్యాల ఊబిలో కూరుకుపోయి లాఠీ ప్రతిష్టను బురదలో ముంచేస్తున్నారు...ఎస్ఐని ఏసీబీ అధికారులు పట్టుకుంటే టపాసులు కాల్చి పండగ చేసుకోవడం ఆ శాఖ పరువు ఏ స్థాయిలో దిగజారిందో అర్థం చేసుకోవచ్చు... సదరు అధికారి ఏ రీతిలో వేధింపులకు గురి చేశాడో స్పష్టమవుతోంది..

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)




2

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూస్తాం

పాలక మండలి చైర్మన్ చంద్రశేఖర్

సిరి కథనానికి స్పందన

### ఆధునిక పాడి క్లీనర్లతో

## వరి సేకరణ రైతులకు లాభాలు



- పాడి క్లీనర్ల వినియోగంతో నాణ్యమైన ధాన్యం
- గతంలో కంటే మెరుగ్గా ధాన్యం కొనుగోలు
- పాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసేందుకు రైతులు మరింత ముందుకు రావాలని
- 1. 40 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ 186.40 కోట్ల చెల్లింపులు
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

5

ప్రతి రైతు తప్పనిసరిగా (ప్యాడి క్లీనర్ వినియోగం) చేయాలని పాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసేందుకు రైతులు మరింత ముందుకు రావాలని ,ప్యాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేయడం వల్ల రైతులకు ప్రతీ క్వింటాలు పై 1 కిలో 500 గ్రాముల వరకు ఆదా అవుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రైతులకు సూచించారు. బుధవారం రాయిలాపూర్ గ్రామంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.

కౌడిపల్లి (సిరి న్యూస్)

## క్రీడలతో మానసికొల్లాసం

- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు
- అండర్-17 ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలు ప్రారంభం

4



# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూస్తాం




- పాలక మండలి చైర్మన్ చంద్రశేఖర్

**ఝరాసంగం నవంబర్ 19 సిరి న్యూస్):** కేతకీ ఆలయ దర్శనానికి వచ్చే భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఓ భక్తుడు .ఈ నెల 16 న సంగారెడ్డి జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమీషనర్ కు పిర్యాదు చేయడంతో ఆ విషయం సిరి పత్రికలో కేతకి ఆలయ అధికారుల నిర్లక్ష్యంతో భక్తులకు అవస్థలు అనే శీర్షికతో వచ్చిన కథనానికి స్పందించిన ఆలయ పాలక మండలి, ఆలయ ఈఓ శివ రుద్రప్ప బుధవారం ఆలయ కార్యాలయంలో ఆలయ సిబ్బంది, అర్చకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్చకులు టికెట్ తీసుకున్న భక్తులకే అభిషేకం చేయించాలని క్యూలైన్‌లో వచ్చిన వారికే దర్శనాలు చేయించాలన్నారు. భక్తుల దర్శనానికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సిబ్బంది చూసుకోవాలన్నారు. సమావేశంలో పాలక మండలి సభ్యులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా అభివృద్ధి నా లక్ష్యం

- అభివృద్ధి, సంక్షేమంపై నిరంతర పర్యవేక్షణ అవసరం
- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- మెదక్ లో త్వరలో క్యాన్సర్ ఆస్పత్రి
- రూ 69.59 లక్షల తో బస్సు ఏర్పాటు చేసి జిల్లా ప్రజలకు క్యాన్సర్ వైద్య సేవలు
- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు



**మెదక్ ప్రతినిధి:నవంబర్19(సిరి న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ అవసరమని మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్ రావు తెలిపారు. పథకాల అమలుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధి నా లక్ష్యమని,మెదక్ లో త్వరలో క్యాన్సర్ ఆస్పత్రి ఏర్పాటుచేస్తామని ఎంపి తెలిపారు.రూ 69.59 లక్షల తో బస్సు ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ప్రజలకు క్యాన్సర్ వైద్య సేవలు అందిస్తామన్నారు. బుధవారం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు మానిటరింగ్ కమిటీ (దిశ ) సమీక్ష సమావేశం బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశానికి ఎంపీ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల ప్రగతి, పథకాల అమలులో ఎదురయ్యే సమస్యలు, వీటి పరిష్కారం, బడ్జెట్ వినియోగం, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ, నిధుల వినియోగం పై అధికారులు సమర్థవంతంగా పనిచేయాలన్నారు.

గత సమావేశంలో చేసిన సిఫార్సులపై ఏలాంటి పురోగతి ఉందని అధికారులను ప్రశ్నించారు. .జిల్లాలో అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర పథకాలు వ్యవసాయ, విద్య, ఆర్ అండ్ బి, పీఎంఏవై, జాతీయ గ్రామీణ జీవనోపాధి , రహదారి అభివృద్ధి, ఇతర సంక్షేమ పథకాలు ఎంపీ అధికారులను సమర్థవంతమైన అమలు,ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా కార్యక్రమాలు తీర్చిదిద్దాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలపై ఫీల్డ్ లెవల్ మానిటరింగ్ పెంచాలని, ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా చూడాలని తెలిపారు.సమావేశములో చర్చించిన నూతన అంశాలు, పరిష్కరించాల్సిన సమస్యలు, శాఖల సూచనలు తదితర అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని బాధ్యత వహించే అధికారులకు మార్గదర్శకాలు ఇవ్వడం జరిగిందన్నారు.సమావేశ వివరాలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ అధికారిక వెబ్‌సైట్‌లో కూడా పొందుపరిచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి, మెదక్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. ప్రజల్లో క్యాన్సర్ పట్ల అవగాహన పొందించడానికి భారత ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఇందులో భాగంగా మెదక్ లో నూతన క్యాన్సర్ హాస్పిటల్ ను నిర్మాణం చేపట్టేందుకు . జిల్లా కలెక్టర్ గారి ప్రత్యేక చొరవతో 1000 గజాల స్థలం ఏర్పాటు చేసే విధంగా పటిష్ట కార్యచరణ ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు, కొత్త పథకాలు ప్రతి ఇంటికి చేరవేసే విధంగా దిశ కమిటీ లో చర్చించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పెండింగ్ ఉన్న నేషనల్ హైవే అంశాలు అటవీ శాఖ అనుమతులు నరసాపూర్ ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న నేషనల్ హైవే 765 డి.జి రోడ్డుకు సంబంధించి, గుమ్మడిదల నర్సాపూర్ ఎలివెంటల్ క్యారిడార్ డి. పి.ఆర్ సంబంధించి చర్చించడం జరిగిందని తెలిపారు. ప్రైవేట్ సంస్థల యాజమాన్యాన్ని ఒప్పించి మొట్టమొదటిసారిగా దేశంలోనే ఏ జిల్లాలో ప్రారంభం కాని విధంగా మెదక్ జిల్లాలో 1000 గజాల స్థలం లో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మించి క్యాన్సర్కు చికిత్సలు అందించే విధంగా జిల్లా కలెక్టర్ చొరవతో త్వరితగతిన ఈ కార్యక్రమం ముందుకు పోతుందన్నారు. దేశంలోనే 736 జిల్లాలో ఎక్కడా ప్రారంభం కానీ ప్రిలిమినరీ క్యాన్సర్ టెస్టింగ్ మెదక్లో ప్రారంభం కావడం శుభ పరిణామంగా పేర్కొన్నారు. జిల్లాలు ప్రతి వారం మండల కేంద్రంలో క్యాన్సర్ ప్రిలిమినరీ పరీక్షల కొరకు ఒక బస్సు తయారు చేస్తున్నట్లు భారత్ రాజ్ నిక్ సంస్థ ముందుకు వచ్చిందని బిడీఎల్ పటాన్చెరువు వారు ఒక బస్సు కొనుగోలు చేసి ఇవ్వడానికి సి ఎస్ ఆర్ నిధులు కింద లెటర్ అందజేయడం జరిగిందన్నారు. ఈ బస్సు ద్వారా ప్రతి మండల కేంద్రంలో హై స్కూల్ ఆవరణలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేసి చికిత్స చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దాదాపు రూ 69. 59 లక్షలతో భారత్ డైనమిక్ లిమిటెడ్ సంస్థలు బస్సు కొనుగోలు చేసి ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.నా కూతురు స్వయానా డాక్టర్ కావడంతో బస్సు ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా క్యాన్సర్ కు వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ దిశ మీటింగ్ లో చర్చించిన అంశాలను, సమస్యలను అధికారులు పష్కరించాలని తెలిపారు. సమావేశంలో డిఆర్ఓ భుజంగ రావు, డిఆర్డిఓ శ్రీనివాసరావు తదితర జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.










# రక్షకులా భక్షకులా!?

## కాసులిస్తేనే.. ఖాకీలకు కనికరం

- ఉమ్మడి మెదక్ జిల్లాలో దిగజారుతున్న ఖాకీల పరువు
- అడ్డగోలుగా అక్రమార్జన
- తీసుకునే లంచంలో పెద్దసార్లకు వాటాలంట...?
- ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం
- అవినీతిపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాలి





(ప్రత్యేక ప్రతినిధి -సిరిన్యూస్) ఉమ్మడి మెదక్ జిల్లాలో పోలీస్ శాఖపై అవినీతి ఆరోపణలు పెరుగుతున్నాయి. కొందరు అధికారులు లంచం లేనిదే పనిచేయడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు నిదర్శనంగా గడిచిన వారం రోజుల్లోనే ఇద్దరు ఎస్సైలు, కానిస్టేబుళ్ళను అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండ్‌గా పట్టుకున్నారు. గత నెలలో ఓ ఎస్ఐని సస్పెండ్ చేశారు. తమ ఉద్యోగాన్ని దుర్వినియోగం చేస్తూ అందినకాడికి దండుకున్నారు. ఎవరైనా తమ మాట వినకుంటే పోలీసు భాషలతో బెదిరింపులకు పాల్పడుతున్నారని అంటు న్నారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం అస్సద్ మహ్మద్ పల్లి తండా వద్ద వరి కోత యంత్రం పరికరాల దొంగతనం జరిగింది. యజమాని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దొంగిలించిన పరికరాలు గ్రామం లోనే హార్వెస్టర్ యజమానికి లభించాయి. కేసు రాజీ కుదిర్చేందుకు స్థానిక ఎస్ఐ రాజేశ్ రూ.40వేలు లంచం డిమాండ్ చేశాడు. బాధితులు ఏసీబీని ఆశ్రయించడంతో పట్టుబడ్డాడు. 2013లో టేక్మాల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ప్రదీప్ అవినీతి శాఖకు చిక్కడంతో అప్పట్లో సైతం పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. పోలీస్ స్టేషన్ ముందు పటాకులు కాల్చి సంబరాలు చేసుకోవడం అంటే ప్రజల్ని లంచాల పేరుతో ఎంత హింసిస్తే ఇంత ఆనందపడతారనేది ఊహించుకోవచ్చు. రాజకీయ నాయకులు ఆయా పనుల మీద ఫోన్ చేసినా ఎవ్వరినీ లెక్క చేసేది కాదు. తన రూటే సపరేటు అంటూ సదరు ఖాకీ నడిపించిన అవినీతి యాత్ర. అలాగే సంగారెడ్డి రూరల్ ఎస్ఐగా ఉన్న రవీందర్ ను అక్టోబరు 3వ తేదీన సస్పెండ్ చేశారు. సంగారెడ్డిలోని లాడ్జిలో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకోగా.. లాడ్జీ నిర్వాహకుడిని ప్రత్యక్ష సాక్షిగా పేర్కొంటూ అతని వద్ద డబ్బులు డిమాండ్ చేసి వేధించాడు. దీంతో లాడ్జీ నిర్వాహకుడు మంజీర నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ వేధింపుల వల్లే ఇదంతా జరిగిందని ప్రాథమిక విచారణలో తేలడంతో సస్పెండ్ చేశారు. భూ పంచాయితీల్లో తల దురుస్తూ... భూ పంచాయితీల్లో ( సివిల్ ) పోలీసులు ఎలాంటి జోక్యం చేసుకోవద్దని న్యాయస్థానాలు, ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. అవేం పట్టించుకోకుండా సివిల్ పంచాయితీలో తల దూరుస్తూ అందిన గాడికి దండుకుంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. రెండు నెలల క్రితం సిద్దిపేట రూరల్ సీఐ తనను చితకబాదడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డట్లు ఓ యువకుడు లేఖ రాశాడు. ప్రస్తుతం ఇదే స్టేషన్లో ఓ గ్రామానికి చెందిన భూమి సెటిల్మెంట్ జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కొల్లూరు భూవివాదాలు, పారిశ్రామిక వివాదాల్లో తలదూర్చుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో పోలీస్ శాఖలో వసూళ్ల పర్వం నడుస్తున్నట్లు చర్చ జరుగుతోంది.

### కేసులు ఏవైనా కాసులు కురిపించాల్సిందే..

పలు పోలీస్ స్టేషన్లలో డీఎస్పీలు, సీఐలు, ఎస్పీలు ఉదారంగా వ్యవహరిస్తుండగా ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్కానిస్టే బుళ్లు, కానిస్టేబుళ్లు మాత్రం చేతులు చాపుతున్న పరిస్థితి దాపురించింది. ఫిర్యాదు చేయడానికి వెళ్లిన బాధితులను కూడా వదలడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇక కేసులను రాజీ కుదర్చడం, నిందితులను పట్టుకు రావడం, ఇతర వ్యవహారాల్లోనూ ఆశిస్తున్నట్లుగా విమర్శలు ఉన్నాయి. ఆర్థిక స్థోమత లేనివారికి సరైన న్యాయం జరగడం లేదని, డబ్బులు లేదంటే పైరవీల ద్వారా వచ్చిన వారికే పెద్దపీట వేస్తున్నారనే చర్చ కొన్ని ఏరియాల్లో నిత్యం జరుగుతోంది. తాజాగా టేక్మాల్ ఎస్ఐ రాజేష్ వ్యవహారం దారుణంగా ఉందంటూ మండల ప్రజలు ఆరోపణలు చేశారు. స్టేషన్కు ఎవరు వచ్చినా వదిలే ప్రసక్తి లేదు అనుకున్నాడేమో... వచ్చిన వారిని ఏదో రూపంలో కాసుల వర్షం కురిపించుకుంటున్నట్లు ప్రజలు చెప్పారు.



### సీసీ కెమెరాల పేరుతో వసూలు..?

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయా గ్రామాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఈ క్రమంలోని టేక్మాల్ ఎస్సై రాజేష్ తనదైన శైలిలో తనకు సీసీ కెమెరాలు ఇప్పించాలంటూ వచ్చిన వారి నల్ల డబ్బులు డిమాండ్ చేస్తూ అక్రమ సంపాదనకు మొగ్గు చూపాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలు సీసీ కెమెరాలు పెట్టింది ఎక్కడ ? వసూలు చేసింది ఎంత ? అన్న అంశాలు ప్రజల్ని ప్రశ్నిస్తున్నాయి. పెట్టిన సీసీ కెమెరాలు సరిగ్గా పనిచేస్తున్నాయా, అవి ఎక్కడెక్కడ ఉన్నాయి అంటూ ఒకరినొకరు ప్రశ్నించుకుంటున్నారు.

### లంచం నా ఒక్కడికే కాదు.. ఉన్నత అధికారులకు కూడా వెళ్తుంది.

స్టేషన్కు వచ్చే ప్రతి కేసులో లంచం తీసుకుంటూ ఆయా స్టేషన్లో విధులు నిర్వర్తించే ఎస్సైలు రొటీన్ గా వచ్చే మాట ఏంటో తెలుసా. ఈ లంచం నాకు ఒక్కడికే కాదు ఉన్నతాధికారులకు కూడా ఇవ్వాలి అంటూ ఎస్ఐ రాజేష్ పదే పదే పది మందితో ఇలాగే చెబుతూ డబ్బులు తీసుకునేవాడు అంటూ ఆరోపణలు చేస్తున్నారు. బాధితున్ని నేరుగా డబ్బులు అడగకుండా మా వాహనాలకు డీజిల్ కావాలి అందుకు డబ్బులు కొట్టండి.. స్టేషన్ లో స్టేషనరీ కి జిరాక్స్ కాపీలకు డబ్బులు కావాలి డబ్బులు కొట్టండి. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి డబ్బులు కొట్టండి.. అంటూ ఇలా ఎన్నో సమస్యలను చూపుతూ వారి వారి అకౌంట్లో డబ్బులు వేయిస్తూ కాసుల పంట కురిపించుకుంటున్నారన్నది బలమైన ఆరోపణ ఉంది.

### ఏసీబీపై అవగాహన పెరగాలి..

ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి భూతం అంతమొందించాలంటే పల్లె పల్లెల్లో అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేయాలి. అవినీతి కేసుల్లో ఇరుక్కున్న అధికారులకు రెండు సార్లు క్షమాభిక్షపెట్టి మూడోసారి సర్వీస్ రిమూవ్ చేయాలి. ప్రభుత్వ ఉద్యోగం అంటేనే అందరూ బంగారు బాతు గుడ్డని అనుకుంటారు. కాగా అది లంచ అవతారంతో అక్రమార్చన చేయవచ్చు అని ముందుకు సాగుతున్న ఉద్యోగులందరికీ చెమటలు పుట్టేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి కార్యాలయంలో లంచం అడిగిన ఉద్యోగి పై ఫిర్యాదు చేయండి అని బహిరంగంగా రాసి ఉంచాలి. లంచం తీసుకునే వారు..ఇచ్చేవారు భయపడాలి...లంచమనే మహమ్మారిని పాతాళం పాతేయాలి.



# క్రీడలతో మానసికొల్లాసం

- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్
- అండర్-17 ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలు ప్రారంభం

**మెదక్ ప్రతినిధి, నవంబర్ 19 (సిరి న్యూస్) :** మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ అన్నారు. క్రీడలతో మానసికొల్లాసం లభిస్తుందన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 17 ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ పోటీలు మెదక్ లో జరిగాయి. వీటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల్లో ప్రోత్సహించేందుకు తన సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు.విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ప్రశాంతమైన వాతావరణం లో ఈ మ్యాచ్ ఆడడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో సభా వేదికను ఏర్పాటు చేసి అత్యాధునిక విద్యుత్ దీపాలతో పాటు సౌండ్ సిస్టంను ఏర్పాటు చేయాలని, అన్ని క్రీడలకు సంబంధించిన కోర్టులను ఏర్పాటు చేసి క్రీడా కారులకు క్రీడా పరికరాలను అందజేయాలని వ్యాయామ ఉపాధ్యాయులు విన్నవించగా వెంటనే స్పందించి ఎమ్మెల్యే త్వరలోనే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ముగింపు కార్యక్రమానికి స్థానిక పార్లమెంటు సభ్యులు ఎం.రఘునందన్ రావు హాజరై క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. సరదాగా కాసేపు క్రీడాకారులతో క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఉమ్మడి మెదక్ జిల్లా నుండి అంతర్జాతీయ క్రికెట్ పోటీలకు ఎంపికైన తిలక్ వర్మను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని క్రీడాకారులకు సూచించారు. వచ్చే నెలలో జరగనున్న మెదక్ పార్లమెంట్ స్థాయి సంసాద్ ఖేలో మహోత్సవం సందర్భంగా నిర్వహించే ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలని వ్యాయామ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల క్రీడా సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్. నాగరాజు ఉమ్మడి మెదక్ జిల్లాకు ఎంపికైన 17 సంవత్సరాల లోపు బాలురు ఇదే నెల చివరి వారంలో జడ్చర్ల, మహబూబ్నగర్ జిల్లా లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీమతి ఏ విజయ, రాష్ట్ర పి.ఈ.టి ల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఎస్. నాగరాజు, టోర్నమెంట్ కన్వీనర్ పీడీ మాధవ రెడ్డి, మెదక్ మండల విద్యాధికారి శంకర్, స్థానిక ప్రభుత్వ పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మల్లేశం, పి.డీలు శ్రీధర్ రెడ్డి, శ్యామయ్య, దేవేందర్ రెడ్డి, రమేష్, శ్రీకాంత్ గౌడ్, అఫ్రీన్ ఫాతిమా,దాసరి మధు, నరేష్, రవి, ప్రదీప్ రెడ్డి మెదక్ జిల్లా స్పోర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు జుబేర్, ఉపాధ్యక్షులు ఎం.ఎల్.ఎన్ రెడ్డి మెదక్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.












# ఆధునిక పాడి క్లీనర్లతో వరి సేకరణ రైతులకు లాభాలు



- పాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసేందుకు రైతులు మరింత ముందుకు రావాలని
- 1. 40 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ 186.40 కోట్ల చెల్లింపులు
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- పాడి క్లీనర్ల వినియోగంతో నాణ్యమైన ధాన్యం
- గతంలో కంటే మెరుగ్గా ధాన్యం కొనుగోలు

**కౌడిపల్లి నవంబర్ 19 (సిరి న్యూస్)** ః ప్రతి రైతు తప్పనిసరిగా (ప్యాడి క్లీనర్ వినియోగం) చేయాలని పాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసేందుకు రైతులు మరింత ముందుకు రావాలని ,ప్యాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేయడం వల్ల రైతులకు ప్రతీ క్వింటాలు పై 1 కిలో 500 గ్రాముల వరకు ఆదా అవుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రైతులకు సూచించారు బుధవారం మండల పరిధిలోని రాయిలాపూర్ గ్రామం లో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలను పరిశీలించారు. రైతులకు పారదర్శకంగా, నష్టాలు లేకుండా ధాన్యం కొనుగోలు చేసే విధానంపై సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో వరి సేకరణ ప్రక్రియ కీలక భూమిక పోషిస్తోంది. అని వివరించారు జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగంగా జరుగుతున్నాయన్నారు. గత సంవత్సరం ఇదే నెలలో 16,060 మంది రైతుల నుంచి 90.728 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ 56.12 కోట్ల చెల్లించగా...ప్రస్తుత సీజన్ కి... ఇప్పటివరకు 37,117 మంది రైతుల నుండి 1.40 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ 186.40 కోట్ల చెల్లింపులు జరిగాయన్నారు. గతంలో కంటే మెరుగ్గా ధాన్యం కొనుగోలు జరుగుతుండడం తో సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులు తెచ్చిన వడ్లను ప్యాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసి తూకం వేయడం జరుగుతోందని, ఈ విధానం వల్ల ధాన్యంలో ఉన్న ధూళి, ఇతర అశుద్ధ పదార్థాలు తొలగిపోయి రైతులకు తూకం నష్టాలు గణనీయంగా తగ్గుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు 37,117 మంది రైతుల నుండి మొత్తం1.40 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి సేకరించిన ధాన్యాన్ని లారీల ద్వారా రైస్ మిల్లులకు పంపినట్లు ధాన్య రుసుములు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్యాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేయడం వల్ల రైతులకు ప్రతీ క్వింటాలు పై 1 కిలో 500 గ్రాముల వరకు ఆదా అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఈ విధానం అత్యంత ప్రయోజనకరమని పేర్కొని, ప్రతి రైతు తప్పనిసరిగా (ప్యాడి క్లీనర్ వినియోగం) చేయాలని సూచించారు. పాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసేందుకు రైతులు మరింత ముందుకు రావాలని కోరారు.ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రమైన ధాన్యం అందుబాటు వంటి ప్రయోజనాలు లభిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కృష్ణ సొసైటీ సీఈవో దుర్గా గౌడ్ సెక్రెటరీ సలీం రైతులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు







# క్రీడల్లో ప్రతిభ చాటిన గీతం విద్యార్థులు




- వివిధ క్రీడలలో బంగారు, రజత పతకాలు కైవసం
- అభినందించిన గీతం ఉన్నతాధికారులు

**పటాన్ చెరు, నవంబర్ 19 (సిరి న్యూస్) :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు లోని విద్యార్థులు వివిధ క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శిస్తూ సంస్థకు కీర్తిని తెచ్చి పెడుతున్నారు. ఆయా ఈవెంట్లలో పతకాలను గెలుచుకుని ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. చెన్నైలోని జేఎన్ఎల్ఎస్ లో జరిగిన 'ది చీఫ్ మినిస్టర్స్ ట్రోఫీ గేమ్స్' రాష్ట్ర స్థాయి పోటీలలో సీఎస్ఈ తొలి ఏడాది విద్యార్థి మందలపు శ్రీశాంత్ స్ట్రీట్ ఫైటర్ 6లో రజత పతకాన్ని సాధించారు. మరో అద్భుతమైన విజయంలో, బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థి రుషికేశ్ మార్కా, హైదరాబాదు లోని హైటెక్ సిటీలో నిర్వహించిన వీవైబీ యాక్టివ్ సీనియర్ టోర్నమెంట్ 2025-26లో (బ్యాడ్మింటన్) పురుషుల సింగిల్స్ లో బంగారు పతకాన్ని గెలుచుకున్నారు. అదే టోర్నమెంటులో పురుషుల డబుల్స్ లో బీబీఏ (ఎఫ్ఎం) తొలి ఏడాది విద్యార్థి ఆయుష్ తో కలిసి రజత పతకాన్ని కూడా సాధించారు. వీటిని అదనంగా, ఇటీవలే బీ.ఆర్క్. మొదటి సంవత్సరం విద్యార్థిని ఆశ్రిత రాజు దాట్ల, భారతీయ పికిల్ బాల్ జాతీయ పోటీలలో 18 ఏళ్ల బాలికల రాష్ట్ర జట్టు ఈవెంటులో బంగారు పతకాన్ని గెలుపొందిన విషయం విదితమే. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, ప్రొఫెసర్ వి.ఆర్. శాస్త్రి, డైరెక్టర్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అండ్ డీన్-కోర్ ఇంజనీరింగ్, ఆతిథ్య విభాగంక్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, క్రీడల విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. నారాయణరావు చౌదరి విజేతలను అభినందించడంతో పాటు వారి నిబద్ధత, కృషి, క్రీడా నైపుణ్యాన్ని ప్రశంసించారు. ఈ విజయాలు విభిన్న అథ్లెటిక్ విభాగాలలో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించడానికి, ప్రతిభను పెంపొందించడానికి గీతం అంకితభావాన్ని ప్రతిబింబిస్తున్నాయి.



# భారతినగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి



- కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి
- జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌కు కార్పొరేటర్ వినతి

**ఆమీన్ పూర్, నవంబర్ 19 (సిరి న్యూస్) :** జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను కలిసి, డివిజన్ పరిధిలో చేపట్టాల్సిన ప్రధాన అభివృద్ధి కార్యక్రమాలపై వినతి పత్రం అందజేసిన భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్.ఐ.జి, ఎం.ఐ.జి కాలనీలలో రూ.2 కోట్లు వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం, అన్నమయ్య ఎన్‌క్లేవ్‌లో సెంట్రల్ మీడియన్ నిర్మాణం, మాక్ సొసైటీ, ఎం.ఐ.జి మరియు అన్నమయ్య కాలనీలలో రూ.1 కోటి వ్యయంతో పార్క్ అభివృద్ధి, అలాగే ఎల్.ఐ.జి మరియు మాక్ సొసైటీలలో రూ.1 కోటి విలువైన మురుగునీటి డ్రెయిన్ నిర్మాణ పనుల ప్రతిపాదనలు, మొత్తం రూ.4 కోట్ల అంచనా వ్యయంతో సిద్ధం చేసిన అభివృద్ధి ప్రతిపాదనలను అందజేశామని తెలిపారు, దీనికి గాను కమిషనర్ శ్రీ ఆర్.వి. కర్ణన్ సానుకూలంగ స్వీకరించి, వెంటనే శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కు పంపి సంబంధిత ఆమోదాల కోసం సూచించారు అని కార్పొరేటర్ తెలిపారు. భారతి నగర్ డివిజన్ అభివృద్ధి కోసం మరిన్ని పనులను త్వరితగతిన ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి కొనసాగుతుందని కార్పొరేటర్ గారు పేర్కొన్నారు.




## మాజీ ప్రధాని ఇందిరా గాంధీ
# జయంతి వేడుకలు

- మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు

**అందోల్, నవంబర్ 19 (సిరిన్యూస్) :** ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేశంలో గరీబ్ హటావో అనే నిదానంతో బడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన ఘనత ఇందిరామ్మకే దక్కుతుందని మెదక్ పార్లమెంట్ సభ్యురాలుగా గెలిచి ప్రధాని అయిందని మెదక్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది ఇందిరాగాంధీ అని మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు అన్నారు. ఓడిఎఫ్, బీడీఎల్ వంటి కర్మ గారాలు ఏర్పాటు చేసి ఇక్కడ యువతకు వేళా ఉద్యోగాలు కల్పించారు అని ఆయన అన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి సిలింగ్ ద్వారా పెద్ద భూస్వాముల నుండి తీసుకొని భూమిలేని నిరుపేద రైతులకు భూములు ఇచ్చి రైతుల గరీబోళ్ల పక్షాపాతిగా ఇందిరా గాంధీ నిర్చాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శివరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ జి మల్లయ్య, మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్, లక్ష్మణ్, శరత్ బాబు, ఆత్మ కమిటీ డైరెక్టర్ యాదయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఖలేద్, కాంగ్రెస్ నాయకులు డాకూరి శ్రీనివాస్, కోషికే రాజశేఖర్, బేగరి అనిల్, ఆకుల నందు, పోచయ్య, జిశాన్, చోటు ఖాన్, అడ్డు, నజీర్ పాల్గొన్నారు.




## కార్యకర్తలకు ఎల్లప్పుడు
# అండగా పార్టీ

- ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సదాశివపేట.నవంబర్ 19 (సిరి న్యూస్) :** సదాశివపేట మండలంలో ని పెద్దాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ భార్య ఇటీవల మృతి చెందడంతో విషయం తెలుసుకున్న సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ మీకు అండగా ఉంటది, దిగులు చెందకుంట ఉండాలని ప్రభాకర్ కు ధైర్యం చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అమరేందర్ రెడ్డి మండల యువత అధ్యక్షులు నరేష్ గౌడ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బేగరి సుధాకర్, గ్రామ మాజీ ఎంపిటిసి రాములు, గ్రామ మాజీ సర్పంచులు బోయిని శ్రీనివాస్, రాదే శంపంతులు, ఆంజయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు సామెల్, బాలరాజ్ గౌడ్, టీ షార్ట్ ప్రభూ, మొగులయ్య, బుచ్చయ్య రాజ మల్లయ్య తదితర నాయకులు వెంట ఉన్నారు.



## శీతాకాలంలో వాహనదారులు
# జాగ్రత్తలు పాటించాలి



**జహీరాబాద్ నవంబర్ 19 ( సిరి న్యూస్)** జహీరాబాద్ ప్రాంతం లో శీతాకాలం తీవ్రత ఎక్కువగాఉన్నందున ఉదయం మరియు రాత్రి వేళల్లో పొగమంచు పేరుకు పోవడం వల్ల రహదారులపై ముందు ఉన్న వాహనాలు కనిపించక ప్రమాదలు జరిగే అవకాశం ఉంది. ఈ సమయంలో ప్రమాదాలు జరగకుండా అన్ని వాహనదారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జహీరాబాద్ రూరల్ యస్.ఐ గారు సూచించారు.

**ద్విచక్ర వాహనదారులు- తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

1. స్పష్టమైన గాజు ఉన్న హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.
2. హైబీమ్ వాడకండి, లోబీమ్ లైట్లు మాత్రమే ఉపయోగించాలి.
3. వేగం తగ్గించి ముందున్న వాహనానికి సురక్షిత దూరం పాటించాలి.
4. రిఫ్లెక్టివ్ జాకెట్లు, స్టిక్కర్లు వాడుకోవాలి.
5. సడన్ బ్రేకులు వేయకుండా జాగ్రత్త పడాలి.. రోడ్డు తడిగా ఉంటే స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంది.
6. టర్నింగ్ అయ్యే ముందు ఇండికేటర్ ఇవ్వాలి.
7. రాత్రి/తెల్లవారుజామున ప్రయాణాలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, ఈ సమయాల్లో పొగమంచు తీవ్రత ఎక్కువ.
8. గ్లౌవ్స్ తప్పనిసరిగా ధరించాలి చేతులు చల్లబడితే వాహన నియంత్రణ తగ్గుతుంది.

**ఫోర్ వీలర్ డ్రైవర్లు – జాగ్రత్తలు**

1. ఫాగ్ ల్యాంప్స్ లేదా లోబీమ్ లైట్లు మాత్రమే వాడాలి.
2. వేగం తగ్గించి నెమ్మదిగా, జాగ్రత్తగా నడపాలి.
3. ముందున్న వాహనానికి సాధారణ దూరం కంటే 3-4 రెట్లు ఎక్కువ దూరం ఉంచాలి.
4. డిఫాగర్ ఉపయోగించాలి / విండోలను కొద్దిగా ఓపెన్ చేసి ఫాగింగ్ నివారించాలి.
5. హాజర్డ్ లైట్లు విజిబిలిటీ తక్కువగా ఉన్నప్పుడు వాడాలి.
6. పొగమంచు లేదా కర్వ్ ప్రాంతాల్లో ఓవర్‌టేక్ చేయవద్దు.
7. లైన్ మార్కింగ్‌లు, రోడ్ రిఫ్లెక్టర్లను గమనిస్తూ నడపాలి.
8. వైపర్స్, లైట్లు, బ్రేకులు సరిగా పనిచేస్తున్నాయో లేదో ముందుగానే తనిఖీ చేసుకోవాలి.
9. సడన్ బ్రేకులు లేదా మలుపులు వద్ద వేగాన్ని నివారించాలి.

**సాధారణ సూచనలు**

ముందుగానే ప్రయాణం ప్రారంభించండి; తొందరపడొద్దు.
హెడ్లైట్లు శుభ్రంగా ఉంచండి.
రోడ్డు సూచనలు, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించండి.
విజిబిలిటీ చాలా తక్కువగా ఉంటే, సురక్షిత ప్రదేశంలో ఆగి వేచి ఉండండి.
ప్రజల భద్రతే మా లక్ష్యం.
శీతాకాలంలో రోడ్లపై వాహనదారులు జాగ్రత్తలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని జహీరాబాద్ రూరల్ యస్.ఐ. యం.కాశీనాథ్ గారు విజ్ఞప్తి చేశారు.

## సబ్ స్టేషన్ ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తు
# కేంద్రంలో అగ్ని ప్రమాదం

**జహీరాబాద్, సిరి న్యూస్) :** జహీరాబాద్ పట్టణంలోని విద్యుత్ కార్యాలయం ఆవరణలో వున్న ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తు కేంద్రంలో బుధవారం అగ్నిప్రమాదం జరిగింది. రిపేర్ సెంటర్ పైనున్న విద్యుత్ తీగల నుంచి నిప్పు రవ్వలు రాలిపడడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ప్రమాదాన్ని గుర్తించి అప్రమత్తమైన సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపు చేసింది. మంటలను త్వరగతిన ఆర్పడంతో రిపేర్ కేంద్రంలో భారీ ఆయిల్ డ్రమ్ములు, ట్రాన్స్ఫార్మర్లు కు ప్రమాదం తప్పింది. మంటలు వ్యాపించకుండా అదుపు చేయడంతో భారీ నష్టం తప్పినట్లైంది.






# నిధులు మంజూరు చేయండి

- జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

**పటాన్ చెరు, నవంబర్ 19 (సిరి న్యూస్):** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనుల నిమిత్తం నిధులు మంజూరు చేయాలని జీ ఎచ్ ఎం సి కమిషనర్ ఆర్ వీ కర్ణన్ ని స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం హైదరాబాద్ లోని జీ ఎచ్ ఎం సి ప్రధాన కార్యాలయం లో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ... పటాన్ చెరు డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో భారీ వర్షాలకు రోడ్లు బాగా దెబ్బ తినడం వల్ల రోడ్లన్నీ గుంతల మయంగా మారాయని అన్నారు. అలాగే వరద నీరు పోయే మార్గం సరిగా లేకపోవడం వల్ల మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తూ స్థానిక ఇళ్లల్లోకి చేరు తున్నాయని దీనివల్ల కాలనీవాసులు తరచూ జబ్బుల బారిన పడుతున్నారని అన్నారు. వరద నీటి వల్ల చిన్న పిల్లలు పాఠశాలలకు వెళ్లేందుకు, వృద్ధులకు చాలా ఇబ్బందిగా మారిందని, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కమిషనర్ కి తెలిపారు. కాలనీల వారీగా పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనుల జాబితా ను ఆయన అందజేశారు. బండ్లగూడ లో నూతన సీసీ రోడ్డు నిర్మాణం, శాంతి నగర్ లో నూతన సీసీ రోడ్డు నిర్మాణం, శ్రీ నగర్ కాలనీ లో నూతన సీసీ రోడ్డు నిర్మాణం, గొల్ల బస్తీ లో నూతన సీసీ రోడ్డు నిర్మాణం, ఆల్విన్ కాలనీ లో నూతన సీసీ రోడ్డు నిర్మాణం, ఎస్ సీ బస్తీ లో నూతన సీసీ రోడ్డు నిర్మాణం, జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో నూతన సీ సి రోడ్డు నిర్మాణం జామియా మసీదు వద్ద నూతన సీసీ రోడ్డు ప్లాట్ఫారం, సరాయి, యాదవ ఫంక్షన్ హాల్ ముందు - వరద నీటి పైపులైను నిర్మాణం చైతన్య నగర్ (పోచమ్మ ఆలయం నుండి ఆర్ అండ్ బి రోడ్డు వరకు)-వరద నీటి పైపులైను నిర్మాణంఈ జాబితా లో ఉన్నాయి. ఈ పనులన్నీ అత్యవసర అభివృద్ధి పనుల గా గుర్తించి ప్రభుత్వం 5 కోట్ల రూపాయల వరకు వెంటనే మంజూరు చేయాలని అన్నారు. ఈ అంచనా వ్యయంతో నిర్మాణ పనులు అవసరమై ఉన్నాయి. కాబట్టి యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరు చేసి పటాన్ చెరు డివిజన్ ప్రజలకు మేలు చేకూర్చాలని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆర్ వి కర్ణన్ ని కోరుతూ వినతి పత్రం అందజేశారు.



METTU KUMAR YADAV
Ward Member (Corporator)
113 - Patancheruvu Division
Greater Hyderabad Municipal Corporation

H. No. 8-102, Road No. 3 J.P. Colony,
Patancheru Sangarddy Dist.
Mobile: 97033 94545
99599 74545

Date:11/11/2025

To
The Commissioner,
Greater Hyderabad Municipal Corporation (GHMC),
Hyderabad.

Subject: Requesting for Laying of New CC Roads and Construction of Storm Water Drain Pipeline in Various Colonies under circle 22, 113 division Patancheru Division.

Sir,

I would like to bring to your kind notice that the following colonies in Patancheru, Division are facing severe road damage and drainage issues. The existing roads are damaged, causing inconvenience to the residents. During the rainy season, water stagnates on the roads and flows into nearby houses, creating unhygienic conditions and health problems for the people, the colony residents are suffering from:

- Continuous waterlogging and overflow during rains.
- Difficulty for school children, senior citizens, and daily commuters to move safely.

In view of the above, I kindly request you to sanction and take immediate action for laying new CC roads and constructing a storm water drain pipeline in the following areas:

Colonies Details are given below

| Sl. No | Name of the Colony | Required Work |
|---|---|---|
| 1 | Bandlaguda | New CC Road |
| 2 | Shanthi Nagar | New CC Road |
| 3 | Sri Nagar | New CC Road |
| 4 | Golla Basthi | New CC Road |
| 5 | Allwyn Colony | New CC Road |
| 6 | SC Basthi | New CC Road |
| 7 | ZPHS School, Near Police Station | New CC Road Platform |
| 8 | Jamia Masjid, old Market Road, Gowtham Nagar | New CC Road platform |

# బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గిద్దెరాజు మరణం లోటు

- 30ఏళ్లుగా ఎనలేని సేవలు చేసిన రాజు
- నివాళులర్పించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్



బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గిద్దె రాజు మరణం పార్టీకి తీరని లోటని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ పేర్కొన్నారు. గిద్దెరాజు మృతదేహానికి బీజేపీ జెండా కప్పి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈసందర్బంగ వారు మాట్లాడుతూ గిద్దెరాజు గత 30సంవత్సరాల నుండి పార్టీకి ఎనలేని సేవలు చేశారని ఇతర పార్టీల వైపు చూడకుండా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి చివరివరకు బీజేపీ లోనే పనిచేసిన నికార్సైన నాయకుడు, వారి మరణం పార్టీకి తీరని లోటు, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని భగవంతుడు కలిగించాలని వారు ప్రార్థించారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి, గుమ్మడిదాల మాజీ మండల అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజిరెడ్డి, యాదగిరి, రాజేందర్ రెడ్డి, శంషాబాద్ రాజు, మరియు జిన్నారం గుమ్మడిదాల మండల బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు.

# మంచి మనసున్న ప్రజానాయకుడు

- ప్రజల బాగు కోరేవాడు
- మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు



**అందోల్ నవంబర్ 19 ( సిరిన్యూస్)** :అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో 17వ వార్డు కౌన్సిలర్ చిట్టిబాబు చిన్న పెద్ద వయసుతో సంబంధం లేకుండా అధికారంలో ఉన్నా అధికారంలో లేకున్నా ప్రజాసేవైనా అంతిమ లక్ష్యం ప్రజల కోసం ఎంత వరకైనా నా శక్తి వంచన ఉన్నంతవరకు వారి కోసం శ్రమిస్తా అని చిట్టిబాబు అన్నారు. ప్రజలకు ఎంత కష్టం వచ్చినా వారి కోసం పోరాటం చేస్తా ఇవే కాకుండా రాత్రి పగలు తేడా లేకుండా నా ప్రజలకు ఏదైనా ఆపద వస్తే అన్న తమ్మి అక్కచెల్లెళ్ల ఆపదలో ఇంటిలో ఒక పెద్ద కొడుకుగా వారి కష్టాలు తీరుస్తానని మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు అన్నారు.

# డిసెంబర్ 1న వందేమాతరం 150 వసంతాల సంబురాలు



- పూర్తిస్థాయిలో ఏర్పాట్లు
- 30 వేల మంది విద్యార్థులతో సామూహిక వందే మాతరం గీతాలాపన
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, నవంబర్ 19 (సిరి న్యూస్)** : వందే మాతర గీతం రచించి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు డిసెంబర్ 1 న పటాన్ చెరు పట్టణంలో 30 వేల మంది విద్యార్థులతో సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమం నిర్వహించ బోతున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం పటాన్ చెరు పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వందేమాతరం 150 ఏళ్ల సంబరాలు కార్యక్రమం పై వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలల ప్రిన్సిపాళ్ళు, కరస్పాండెంట్లు, ఉపాధ్యాయుల తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమానికి నినాదంగా మారిన వందేమాతరం గేయం కేవలం పాట మాత్రమే కాకుండా దేశభక్తి, ఐక్యత, త్యాగం, ధైర్యానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. బంకిమ్ చంద్ర చటర్జీ రాసిన ఈ గేయం స్వాతంత్ర్య సమర యోధుల నుంచి పాఠశాల విద్యార్థుల వరకు, తరతరాలను దేశ ప్రేమతో ప్రేరేపించిందని ఉద్ఘాటించారు. అదే విధంగా వందేమాతరం మన దేశాన్ని ప్రగతి పథంలో నడిపించే నిత్య చైతన్య గేయమని అన్నారు. వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 1వ తేదీన పటాన్ చెరు పట్టణంలోని నోవాపాన్ పరిశ్రమ సమీపంలోని మైదానంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు,. సామూహిక గీతాలాపన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధి లోని ప్రతి పాఠశాల, కళాశాలలకు విద్యార్థినీ విద్యార్థులు, అన్ని శాఖల ఉద్యోగులు, పుర ప్రముఖులు,. ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఈ కార్యక్రమం లో పాల్గొన బోతున్నారని తెలిపారు. కార్యక్రమం సందర్భంగా ఎవరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో పటాన్ చెరు డిఎస్పి ప్రభాకర్, సిఐ వినాయక్ రెడ్డి,. జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఎంపీడీవో యాదగిరి, మండల విద్యా శాఖ అధికారులు పి. పీ.రాథోడ్, నాగేశ్వర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో జగనన్న పర్యటన

- వైయస్సార్ కాంగ్రెస్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రంగాల రమేష్



**అందోల్, నవంబర్ 19 (సిరి న్యూస్):** బుధవారం జోగిపేట విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రంగాల రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బేగంపేట ఎయిర్పోర్ట్ దగ్గర వైఎస్ఆర్సిపి కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని స్వాగతం పలికారు. నాంపల్లి కోర్టుకు హాజరవుతారు అనంతరం తిరిగి 12 గంటలకు లోటస్పాండ్ చేరుకొని కార్యకర్తలకు కొద్దిసేపు మాట్లాడతారు జగనన్నకు తెలంగాణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు ఉన్నది తెలుసు తెలంగాణలో కూడా పార్టీ పెట్టాలని నినాదాలు వినిపించే అవకాశాలు ఉన్నాయని రంగల రమేష్ అన్నారు. కాబట్టి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో లోటస్పాండ్ చేరుకొని జగనన్న సమావేశంలో పాల్గొనాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజ్ సెక్రటరీ రంగాల రమేష్, డిజీ మల్లయ్య యాదవ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.



# కార్తీక మాసం.. వన భోజనాలు

- కార్యక్రమంలో పాల్గున తహసీల్దార్ శివప్రసాద్, ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి

**చేగుంట నవంబర్ 19 (సిరి న్యూస్) :** చేగుంట పట్టణ కేంద్రం లో గల ప్రముఖ సంఘ సేవకులు అయిత కుటుంబ సభ్యుల సమేతంగా నిర్వహించిన కార్తీక మాస వనభోజనాలు కార్యక్రమంలో చేగుంట తాసిల్దార్ శివప్రసాద్, స్థానిక ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసంలో వనభోజనాలు అంటే కుటుంబం, స్నేహితులతో కలిసి వ్యవసాయ క్షేత్రాలు,తోటలు, దేవాలయాలు, ముఖ్యంగా ఉసిరి చెట్ల కింద భోజనం చేయడం ఈ ఆచారం. ఈ వనభోజనాలు ప్రకృతితో బంధాన్ని గుర్తు చేస్తూ, ఆనందాన్ని, ఉల్లాసాన్ని పంచుతుంది. కార్తీక మాసంలో ఎక్కవగా ఉసిరి చెట్టు కింద భోజనం చేయడం చాలా పవిత్రమైనదిగాభావిస్తారని, ఉసిరి చెట్టును లక్ష్మీ స్వరూపంగా భావిస్తారని వారు ఉన్నారు. అనంతరం ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి వనభోజనాల ప్రాముఖ్యత తెలియజేశారు. వనభోజనాల వల్ల ప్రకృతితో అనుబంధం ప్రకృతి మధ్య విందు ఏర్పాటు చేసుకోవడం ద్వారా, ప్రకృతితో మనకున్న బంధాన్ని గుర్తు చేసుకోవచ్చని, ఉసిరి చెట్టు క్రింద భోజనం చేయడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని అన్నారు. ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్మీ స్వరూపం, ఉసిరి చెట్టును లక్ష్మీ స్వరూపంగా భావిస్తారు, కాబట్టి దీని కింద భోజనం చేయడం వల్ల



లక్ష్మీ కటాక్షం లభిస్తుందని అన్నారు . పిఏసిఎస్ అయిత రఘురాములు మాట్లాడుతూ సభ్యులకు, స్నేహితులకు, బంధువులకు ఆనందాన్ని, ఉల్లాసాన్ని అందిస్తాయి. ఆ ఆనందం ఉల్లాసం ఈ వనభోజనాలు వల్ల కుటుంబ సభ్యులకు లభిస్తుంది అని అన్నారు.

### ఇతర విశేషాలు:

కార్తీక వనభోజనాలలో భాగంగా కుటుంబ సభ్యులు,సామూహిక సత్యనారాయణ వ్రతాలు కూడా నిర్వహిస్తారు.ఈ సమయంలో, ఇంట్లోని వంటకాలను తీసుకుని వనంలోకి వెళ్లి స్నేహితులు, బంధువులతో కలిసి భోజనం చేస్తారు. సామూహిక భోజనాలలో భాగంగా, పిల్లలకు కూడా ఆనందాన్ని కలిగించే విధంగా ఆటలు, పాటలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారని అన్నారు. కార్తీక వనభోజనాలు కేవలం ఆహార విందు మాత్రమే కాదు, కుటుంబ బంధాలను బలపరిచే, ప్రకృతితో అనుబంధాన్ని పెంచుకునే ఒక సాంప్రదాయక వేడుక అని పుర ప్రముఖులు అన్నారు.



## తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ

- ఆమె జీవితం నేటి తరానికి ఆదర్శం
- ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్



**నార్సింగి, నవంబర్ 19 (సిరి న్యూస్) :** దేశ సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ అని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్ అన్నారు. బుధవారం మండల పరిధి గ్రామమైన శేరిపల్లి లో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఇందిరా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇందిరా గాంధీ జీవితం రాజకీయ నాయకులకు, ముఖ్యంగా మహిళలకు ఆదర్శమని అన్నారు. భారత దేశంలో పేదరిక నిర్మూలన కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, దిగ్విజయంగా అమలు పరిచారని, నవ భారత నిర్మాణానికి పునాదులు వేసిన ఘనురాలని కొనియాడారు. దేశ సేవలో ప్రాణాలను సైతం అర్పించిన కుటుంబం గాంధీ కుటుంబం అని అన్నారు. అమెరికా వంటి అగ్ర దేశాల వత్తిళ్లకు బెదరకుండా, లొంగకుండా దేశ అభివృద్దే లక్ష్యంగా పరిపాలన సాగించిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జీవితాన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీరామ్ భరత్, మాజీ ఉప సర్పంచ్ చెప్యాల బాలాజీ, నాయకులు బాబు, లక్ష్మీ నరసింహులు, తాళ్ళ చిన్న కృష్ణా గౌడ్, జయరాం గౌడ్, చెప్యాల వెంకటేశం, అశోక్, చినబాబు, యూత్ నాయకులు బాలకృష్ణ గౌడ్, చెప్యాల విజయ్ కుమార్, నరసింహులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు

**మెదక్ ప్రతినిధి, సిరి న్యూస్ :** గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని, వీటిని వినియోగించుకొని యువత, విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ కోరారు.బుధవారం స్థానిక గ్రంథాలయంలో జరుగుతున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఆరవ రోజు సందర్భంగా, ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.భారత తొలి మహిళా ప్రధానిగా నిలిచిన ఇందిరా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు అర్పించి నివాళులు ఘటించారు. తరువాత గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పాత నాణేల సేకరణ ప్రదర్శన తిలకించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ, మహిళల విజయాలను గుర్తించడం, సమానత్వం పై అవగాహన పెంపొందించడం మహిళా దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గ్రంథాలయ వారోత్సవాల్లో మహిళా దినోత్సవాన్ని సంప్రదాయంగా నిర్వహించడం ద్వారా గ్రంథాలయాల్లో మహిళల పాత్ర, పుస్తక పఠనంపై వారి పాల్గొనడం మరింత పెరుగుతుందని తెలిపారు. యువత, విద్యార్థులు గ్రంథాలయాలను విస్తృతంగా ఉపయోగించి ఉన్నత లక్ష్యాలు సాధించాలన్నారు.ఆర్‌డీఓ రమాదేవి, గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, కార్యదర్శి వంశీకృష్ణ, సిబ్బంది జె. యాదగిరి తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా అయ్యప్ప పూజ



**కౌడిపల్లి నవంబర్ 19 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని పాంపల్లి గ్రామంలో బుధవారం గ్రామానికి చెందిన చొక్కారపు శ్రీకాంత్ ( గురు స్వామి) ఆంజనేయ స్వామి ఆలయం వద్ద అయ్యప్ప పూజ ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు .అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించిన అయ్యప్ప పూజకు భక్తులు హాజరై తీర్థ ప్రసాదాలను స్వీకరించారు పూజ అనంతరం అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. వివిధ గ్రామాల స్వాములు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మదూర్ సహకార సంఘం పాలకవర్గం పునరుద్ధరణ



**చిన్న శంకరంపేట నవంబర్ 19 (సిరి న్యూస్)** మండలంలోని మదూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గాన్ని పునరుద్ధరిస్తూ అధికారులు బుధవారం నాడు అధికారులు ఆదేశాలు జారి చేశారు. గత మూడు నెలల క్రితం ప్రభుత్వం పాలకవర్గాన్ని రద్దు చేయడంతో పాత పాలకవర్గం కోర్టును ఆశ్రయించారు కోర్టు ఆదేశాల మేరకు చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి 12 మంది డైరెక్టర్లను పునరుద్ధరిస్తూ ఆదేశాలు జారిచేసారు. చైర్మన్ తో పాటు పాలకవర్గం బాధ్యతలు స్వీకరించనున్నట్లు సీఈఓ కృష్ణ తెలిపారు.

## కమ్మేస్తున్న పొగమంచు

# జాగ్రత్తలు తప్పనిసరి

▪ ఎస్ఐ సృజన

**నార్సింగి, నవంబర్ 19 (సిరి న్యూస్) :** పొగ మంచు పేరుకు పోవడంతో రహదారి పై ముందు ఉన్న వాహనాలు కనిపించక ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని ఎస్ఐ బీమరి సృజన అన్నారు. శీతాకాలం లో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఎస్ఐ సృజన పలు సూచనలు చేశారు. శీతాకాలం లో ఉదయం, రాత్రి పొగ మంచు తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ అని, వీలైనంత వరకు ఆ సమయాలలో ప్రయాణం మానుకోవాలని సూచించారు. తప్పనిసరిగా ప్రయాణించాల్సి వస్తే ముందుగానే ప్రయాణం ప్రారంభించి తొందరపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని, హెల్మెట్ కు ఉండే అద్దం స్పష్టంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సాధారణ రోజులలో వాహనాలకు మధ్య ఉంచే దూరం కన్నా ఎక్కువ దూరం ఉంచాలని, వాహనాన్ని తక్కువ వేగం తో




నడపాలని, సడన్ బ్రేక్ వేయకూడదని రోడ్డు తడిగా ఉంటే వాహనం జారి పడే అవకాశం ఉందని అన్నారు. చలికి చేతులు చల్లబడితే వాహన నియంత్రణ తగే అవకాశం ఉన్నందువల్ల చేతులకు గ్లోవ్స్ ధరించాలని, రిఫ్లెక్టివ్ జాకెట్లు, స్టిక్కర్లు వాడాలని చెప్పారు. హై బీమ్ లైట్లు కాకుండా లో బీమ్ లైట్లను వాడాలని, మలుపుల వద్ద ఇండికేటర్లు తప్పనిసరిగా వాడాలని అన్నారు. కార్లు ఇతర వాహనాలు నడిపే వాహనదారులు ఫాగ్ ల్యాంప్స్ లేదా లో బీమ్ లైట్లు మాత్రమే వాడాలని, హజార్డ్ లైట్లు రోడ్డు పై స్పష్టత లేనప్పుడే వాడాలని అన్నారు.

మామూలు కంటే వాహన వేగాన్ని తక్కువగా ఉంచాలని, పొగ మంచు తో స్పష్టత లేని చోట, మలుపుల వద్ద ఓవర్టేక్ చేయకూడదని అన్నారు. మంచు వల్ల వాహనాల అద్దాల పై తేమ వచ్చి రోడ్డు సరిగా కనబడకుండా ఉండే అవకాశం ఉందని, డిఫోగర్ ఉపయోగించాలని, లేదా వాహన కిటికీ అద్దాలను కాస్త తెరిచి ఉంచుకోవాలని సూచించారు. రహదారుల పై ఉండే లైన్ మార్కింగ్, రోడ్ రిఫ్లెక్టర్లను గమనిస్తూ లైన్ డ్రైవింగ్ చేయాలని అన్నారు. అన్నిటికంటే ముందు వాహనాన్ని తీసే ముందు వాహన లైట్లు, అద్దాలు, లైట్ల శుభ్రత, వైపర్ లు, బ్రేకులు ఇతరత్రా వాటిని పరిశీలించి అన్ని సరిగ్గా ఉంటేనే ఆ వాహనం పై ప్రయాణించాలని అన్నారు. రోడ్డు భద్రత నియమాలు కచ్చితంగా పాటించాలని, రోడ్డు పై ఉండే సూచనలు, ట్రాఫిక్ నియమ నిబంధనలు అందరూ విధిగా పాటించాలని, గమ్యానికి సురక్షితంగా చేరుకోవాలని అన్నారు. ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యమని, ఎక్కడైనా ప్రమాదాలు జరిగితే మనకెందుకులే అని ఊరుకోకుండా వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్ కు లేదా 100 నెంబర్ పై సమాచారం అందించాలని, మీ ఒక్క ఫోన్ కాల్ తో సరైన సమయం లో సహాయం అందిస్తే ప్రమాద బాధితుల ప్రాణాలను కాపాడగలమని ఎస్ఐ బీమరి సృజన అన్నారు.

## సహకార సంఘం చైర్మన్ పై

# అవిశ్వాస తీర్మానం



**చిన్నశంకరంపేట, నవంబర్ 19 (సిరి న్యూస్):** మండలంలోని చందంపేట రైతు సహకార సంఘం చైర్మన్ చింతల సత్యం పై సొసైటీ డైరెక్టర్ లు అవిశ్వాస తీర్మానం పెట్టారు. సంఘం డైరెక్టర్ లు అవిశ్వాస తీర్మానం కాపీ ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అలాగే సీఈఓ కరుణాకర్ కు అందించారు. సహకార సంఘం నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు డైరెక్టర్ లు పేర్కొన్నారు. డైరెక్టర్ లు మల్లారెడ్డి, పాండు, నర్సింహా రెడ్డి, , శేఖమ్మ, రామ్ రెడ్డి, బాలయ్య తదితరులు కలిసి చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ



**చిన్నశంకరంపేట్ నవంబర్ 19 (సిరి న్యూస్):** మండలంలోని జంగరాయి గ్రామానికి చెందిన సహకార సంఘం డైరెక్టర్ మినుపూరి సిద్దిరెడ్డి, అలాగే సంగాయిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తోట సత్తమ్మ మరణించిన విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి బుధవారం నాడు వారి గృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కుమార్ గౌడ్, పూలపల్లి యాదగిరి యాదవ్, మంచాల లక్ష్మణ్, దయానంద్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపీటీసీ ప్రసాద్ గౌడ్, మండల నాయకులు, బందెల ప్రభాకర్, పడాల శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, బాగారెడ్డి, సంజీవరెడ్డి,నాగరాజు కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## భారతదేశ ఉక్కు మహిళ

# ఇందిరా గాంధీ

- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రావు
- మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఇందిరమ్మ జయంతి వేడుకలు

**మెదక్ ప్రతినిధి:నవంబర్ 19(సిరి న్యూస్)** తన పరిపాలన దక్షతతో భారత దేశ ఉక్కుమహిళగా పేరుగాంచిన వీరవనిత మాజీ ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ అని మెదక్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మేడి మధుసూదన్ రావ్ కొనియాడారు. బుధవారం ఇందిరాగాంధీ జయంతి పురస్కరించుకొని మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పేదలకు ఆమె అందించిన సంక్షేమాన్ని స్మరించుకుంటూ ఆమె చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రావ్ మాట్లాడుతూ.. పేదలకు సంక్షేమం, అభివృద్ధిని దగ్గరికి చేసి భారతీయుల గుండెలో పదిలంగా నిలిచిపోయారని తెలిపారు. ఆనాడు ఆ మహానేత ముందు చూపుతో చేపట్టిన సంక్షేమ పథకాల ఫలితంగా దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. ఇందిరమ్మ పాలన స్ఫూర్తితో తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తుందని వివరించారు. ఇందిరా గాంధీ మహిళా సాధికారితకోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఆమె పాలనలో బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఇందిరా గాంధీ స్మృత్యర్థం పలు కార్యక్రమాలను చేపట్టలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్లు దుర్గ ప్రసాద్,ఆరిఫ్ అంజద్,నిఖిల్, జ్యోతి,, మరియు కాంగ్రెస్ నాయకులు హనుమకొండ దయసాగర్, గాడి రమేష్ దేవుల సింగ్ నాయక్,కృష్ణ హరిత,స్వరూప తదితర నాయకులు పాల్గొన్నారు

# వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

**నర్సాపూర్ నవంబర్ 19 (సిరి న్యూస్) :** మంచి నీటి సరఫరా చేసే మిషన్ భగీరథ పైపు లైన్ కట్ వాలు ఊడిపోవడంతో వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు నర్సాపూర్ పట్టణం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం సమీపంలో సంగారెడ్డి వెళ్ళే రహదారి పక్కన ఈ పైపులైన్ ఉండడంతో ప్రయాణికులు ఆగి ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న నీటిని చూసి ఫోటోలు తీసుకున్నారు పైపులైన్ ద్వారా రహదారి వెంట ఎక్కువ నీరు వృధాగా పోయింది.



మండల పరిధిలోని ధర్మసాగర్ గేటు వద్ద బుధవారం ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దలు అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు వల్దాస్ మల్లేష్ గౌడ్ ,ఉపాధ్యక్షులు కాజీపేట రాజేందర్ , నాయకులు కృష్ణా పటేల్, ధర్మసాగర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**కౌడిపల్లి నవంబర్ 19 ( సిరి న్యూస్ )**





- పోలీసుల అదుపులో ఫారుక్ అన్సారీని హత్య చేసిన నిందితులు
- వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి నరేందర్ గౌడ్, సిఐ జాన్ రెడ్డి

# వీడిన మర్డర్ కేసు మిస్టరీ

**నర్సాపూర్ నవంబర్ 19 (సిరి న్యూస్)** నర్సాపూర్ పట్టణంలో ఉన్న రాయ రావు చెరువు సమీపంలో ఫరూక్ అన్సారి (25) అనే వ్యక్తిని సోమవారం రాత్రి అతి దారుణంగా కత్తులతో పొడిచి చంపారు. డీఎస్పీ నరేందర్ గౌడ్ ఆదేశాల మేరకు సిఐ జాన్ రెడ్డి ఎస్సై రంజిత్ రెడ్డి బృందాలుగా ఏర్పడి నిందితులను అదుపులో తీసుకొని బుధవారం డీఎస్పీ నరేందర్ గౌడ్ విలేకరుల ముందు ప్రవేశపెట్టారు. డీఎస్పీ మాట్లాడుతూ.. ఉత్తరప్రదేశ్ రాష్టానికి చెందిన ఫారూఖ్ అన్సారీకి దోమడుగు గ్రామానికి చెందిన సల్మా బేగంతో ఆరు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం జరిగింది. సల్మా బేగం నర్సాపూర్ లో చదువుకునే సమయంలో ఆస్మా బేగంతో పరిచయం అయింది. ప్రస్తుతం భార్య భర్తలు షారూక్ అన్సారీ, సల్మా బేగం నర్సాపూర్ పట్టణంలో నివాసం ఉంటున్నారు. జహీరాబాద్ పట్టణానికి చెందిన షబ్బీర్ నర్సాపూర్ పట్టణానికి చెందిన ఆస్మా బేగంతో కొన్ని సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. షబ్బీర్ గత సంవత్సరం ఇతర కేసులలో సంబంధం ఉండడంతో రాజమండ్రి జైల్లో ఉన్నారు. ఆ సమయంలో ఆస్మా బేగం తల్లిగారి గ్రామమైన నర్సాపూర్ లో నివాసం ఉంటుంది ఆ సమయంలో ఫారూఖ్ ,ఆస్మా బేగంతో సనిహితంగా ఉన్నారు ఈ విషయం తెలుసుకున్న షబ్బర్ కుటుంబ సభ్యులు ఫారూఖ్ కుటుంబ సభ్యుల మధ్య గొడవ జరిగింది సోమవారం ఉదయం కుటుంబ సభ్యులు ఈ విషయంపై చర్చించుకున్నారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి రాయ రావు చెరువు దగ్గరకి షారుఖ్ అన్సారిని పిలిచిన కుటుంబ సభ్యులు ఆస్మా బేగం భర్త షబ్బర్ ,షబ్బర్ తండ్రి తల్లి రేష్మ షబ్బర్ స్నేహితుడు అంబా దాస్, శివారెడ్డి కాళ్లు, చేతులు పట్టుకొని కత్తితో దారుణంగా 9 నుంచి 11 పోట్లు పొడిచి గొంతు కోసి పక్కన ఉన్న చెట్ల పొదలలో పడేశారు అని తెలిపారు నర్సాపూర్ ఎస్సై రంజిత్ రెడ్డి వారి బృందాన్ని అభినందించారు

## ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి

- తపస్ ఆధ్వర్యంలో ఎంపీ రఘునందరావుకు వినతి పత్రం అందజేత



**చేగుంట నవంబర్ 19 (సిరి న్యూస్ ):** చేగుంట మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2010 కంటే ముందు నియమితులైన ఉపాధ్యాయులందరికీ టెట్ నుంచి మినహాయింపు ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం తో సంప్రదించి, అదేవిధంగా లోక్ సభలోఈ అంశాన్ని ప్రస్తావించాలని, తపస్ మెదక్ జిల్లా శాఖ ఎంపీ రఘునందన్ రావు ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ , తపస్ రాష్ట్ర కార్యదర్శి దుబాషి భాస్కర్, చేగుంట మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేశం, కృష్ణమూర్తి, తపస్ జిల్లా బాద్యులు కృష్ణమూర్తి, సురేందర్,ఎస్.రమేష్, సుమతి, మంజులత, సంధ్యా రాణి,మంజులత, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరాలపై అవగాహన అవసరం

- చేగుంట ఎస్సై శ్రీ చైతన్య కుమార్ రెడ్డి




**చేగుంట నవంబర్ 19,సిరి న్యూస్ :** మెదక్ జిల్లా చేగుంట లోసైబర్ నేరాలపై జిల్లా ఎస్పీ ఆదేశానుసారం చేగుంట ఎస్ఐ శ్రీచైతన్య కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఎస్ఐ శ్రీనివాస్, ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.. వారు మాట్లాడుతూ, మండలంలో ఉన్న ప్రజలు, ఎవరు ఏమి ఫోన్ చేసినా, ఓటిపి చెప్పకూడదని, బ్యాంకు నుంచి ఫోన్ చేసినాము, మీకు జాబ్ వస్తది, మీరు ముందుగా , మాకు కొన్ని డబ్బులు కట్టమని చెపుతారు, ఇలాంటి మోసపూరిత ఫోన్ కాల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు చెప్పారు ఎవరైనా సైబర్ నేరాలకు మోసపోతే, అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్ కు కానీ , 1930 కు కానీ ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని అన్నారు,ఈ కార్యక్రమం లో ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి, ఎస్ఐ 2, బిక్య నాయక్, కానిస్టేబుల్, తదితరులు పాల్గొన్నారు..

## యశ్వంత్ రెడ్డియే సొసైటీ ఛైర్మన్

**టేక్మాల్, నవంబర్ 19 (సిరి న్యూస్):** హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో యశ్వంత్ రెడ్డినే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ గా కొనసాగిస్తూ డీసీవో ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయనకు డీసీవో కరుణాకర్ ఉత్తర్వులను అందజేశారు. టేక్మాల్ సొసైటీ ఛైర్మన్ గా కొనసాగుతన్న ఆయనపై కాంగ్రెస్ పార్టీ బలపర్చిన డైరక్టర్లు కొందరు అవినీతి ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో డీసీవో ఆయన ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. అవినీతి ఆరోపణలు నిరూపింతం కాకుండానే తనను ఏ విధంగా సస్పెండ్ చేస్తారని హైకోర్టును ఆశ్రయించారు. విచారణ పూర్తి కాకుండానే కొందరి డైరక్టర్ల ఫిర్యాదుతో అధికార పార్టీ ప్రోద్భలంతో చైర్మన్ ను సస్పెండ్ చేయడం సరికాదని కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో సొసైటీ కమీషనర్ సమర్పించిన నివేదిక ఆధారంగా యశ్వంత్ రెడ్డిపై ఎలాంటి అవినీతి ఆరోపణలు రుజువుకాలేదని, అందుకు తాము సస్పెండ్ ను ఎత్తివేస్తూ 2014 ఆగస్టు 14 తేదీకి ముందు ఉన్న పాలక వర్గాన్ని కొనసాగించనున్నట్లు పేర్కొవడంతో పాత పాలక వర్గాన్ని యాధాతదంగా కొనసాగిస్తున్నట్లు నవంబర్ 19, 2025న డీసీవో ఉత్తర్వులను జారీ చేశారు. దీంతో పాత పాలక వర్గమే కొనసాగుతున్నట్లు ఉత్తర్వుల్లో వెల్లడైంది. చైర్ పర్సన్ ఇంచార్జీ ఛైర్మన్ యశ్వంత్ రెడ్డి, పర్సన్ ఇంచార్జీ సభ్యులుగా వెంకయ్య, ఆకులపల్లి పాపయ్య, సాదు కిషన్, చందర్, బాగారెడ్డిగారి నర్సింహా రెడ్డి, మంగమ్మ, పులి సత్యనారాయణ, ముదియాడ శ్రీశైలం, నాయికోటి శ్రీరాములు, సర్వని లక్ష్మిలు కొనసాగుతున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో నేటి నుంచి టేక్మాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాత పాలక వర్గమే కొనసాగనుందని తెలిపారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కౌడిపల్లి నవంబర్ 19 ( సిరి న్యూస్ ):** తోటి స్నేహితుడు హఠాన్మరణం చెందడంతో మృతుని కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సాయం అందజేశారు మండల పరిధి ధర్మసాగర్ గ్రామానికి చెందిన చిత్తారి కాళిదాసు 40 గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు కాళిదాస్ అంత్యక్రియలు బుధవారం ధర్మసాగర్ గ్రామంలో నిర్వహించారు. కాళిదాసు స్నేహితులు 1999 2000 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ అందరూ కలిసి వాట్సాప్ గ్రూప్ ద్వారా ఒకటై 30 వేల రూపాయల నగదును కాళిదాస్ భార్య పుష్పకు అందజేశారు. కాళిదాసు కు ఇద్దరు కూతుర్లు ఒక కొడుకు ఉన్నారు .చిన్న వయసులో కాళిదాస్ ఆకాల మరణం బాధిస్తుందని స్నేహితులు అన్నారు .కుటుంబానికి అండగా ఉంటామని స్నేహితులు భరోసా కల్పించారు. మిత్రులు చంద్రం కృష్ణ గౌడ్, అప్పటి సంతోష్ కుమార్ సందేగళ్ళ మల్లేష్, శరత్ కుమార్,, రమేష్ సహకారంతో నర్సింలు గౌడ్ ,వెంకటేష్ రమేష్ , నర్సింలు, వడ్ల భిక్షపతి, బండమీది శంకర్ గౌడ్ , పోచగౌడ్ , లు అందజేశారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి



**నర్సాపూర్, సిరి న్యూస్ :** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. చిలిపిచేడ్ మండలం లోని శిలంపల్లి రైతు వేదిక వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆర్డీవో మైపాల్ రెడ్డి మాట్లాడుతూ చీమ వచ్చిన ధాన్యాన్ని వెంటనే కంట వేసి రైస్ మిల్లులకు తరలించాలన్నారు. కొనుగోలు వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని రైతులకు 48 గంటలలోగా చెల్లింపులు జరిగేలా చూడాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన అర్పాలినా తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలన్నారు మిల్లుల వద్ద లారీలను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు దించుకొని లోడింగ్ సమస్యలు లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు గ్రేడ్ ఏ ధాన్యానికి రూ. 2389 కాగా బి గ్రేడ్ 2369 మద్దతు ధర మీద కొనుగోలు చేయాలని సూచించారు రైతులను డబ్బులు ఇవ్వరు అడిగిన ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు అధికారులు కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల ఇబ్బందులపై చర్యలు తీసుకోవాలని సూచించారు ఆయన వెంట ఎమ్మార్వో సహదేవ్, ఆర్ఐ సునీల్ చౌహన్, రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు. మండలంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో మైపాల్ రెడ్డి సందర్శించారు. ఆర్డిఓ మాట్లాడుతూ రైతులు దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సెంటర్ లోనే నాణ్యమైన ధాన్యాన్ని 7%తేమకు మించకుండా విక్రయించాలని సూచించారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**తూప్రాన్ నవంబర్ 19 సిరి న్యూస్** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోనికరీంగూడా చౌరస్తా వద్ద బైకు అదుపుతప్పి డివైడర్ను ఢీకొన్న వ్యక్తి చికిత్స పొందుతూ పన్నీర్ వెంకటేష్ మృతి వ్యాపారరీత్య హైదరాబాదు లో నివాసముంటున్న వెంకటేష్ సొంత పనిమీద నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ తన అక్క వద్దకు శనివారం రోజు బయలుదేరి నాడు తిరిగి ఆదివారం రోజు హైదరాబాదుకు వస్తుండగా మార్గమధ్యలో తూప్రాన్ కరీం గూడా వద్ద బైక్ అదుపుతప్పి డివైడర్ను ఢీకొని తలకు తీవ్ర గాయం కావడంతో తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రధమ చికిత్స నిర్వహించి హైదరాబాద్ లో ని ఒక ప్రైవేటు ఆసుపత్రికి రలించగ చికిత్స పొందుతూ మంగళవారం రోజు రాత్రి చనిపోయాడని అతని భార్య వేద బుధవారం రోజు తూప్రాన్ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చిన పరంగా కేసు నమోదు చేసి తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహాన్ని పెట్టడం జరిగింది రేపు పోస్టుమార్టం తరువాత అప్పగిస్తామని తూప్రాన్ ఎస్ఐ శివానందం తెలిపారు

**చేగుంట మండల పరిదిలోని గొల్లపల్లి గ్రామంలో మండల బిజెపి అధ్యక్షులు దొంతి రెడ్డి ఎల్లారెడ్డి వారి తండ్రి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను కలిసి, పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా బిజెపి అధ్యక్షులు,తాజా మాజీ ఎంపీటీసీ బింగి గణేష్,మండల మాజీ అధ్యక్షులు భూపాల్, కొండి స్వామి, కుమ్మరి నర్సిములు,తదితరులు పాల్గొన్నారు.**



చేగుంట నవంబర్ 19,సీరి న్యూస్